శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పంచ హారతులు



అన్న సమారాధన కార్యక్రమం

ఎస్.రాయవరం, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఎస్.రాయవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అద్దాల ఈశ్వరరావు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచ హారతులు సమర్పించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమాలు పండితులు చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగాయి. ప్రతి శనివారం ఆలయంలో అన్న సమారాధన కార్యక్రమం జరుగునని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

పద్మనాభం నామినేషన్ల పరిశీలన ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్ అభిషిక్త కిషోర్

పద్మనాభం, అక్టోబర్ 24,ప్రభాతవార్త



పద్మనాభం మండల పరిషత్ కార్యాలయంలో శనిచేపట్టిన ఎంపీటీసీల నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు కోసం మండల కాంప్లెక్స్ ఆవరణలో ఉన్న నూతన మండల పరిషత్ సమావేశ మందిరంను, అనంతుని కొండమెట్ల వద్ద ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే ఎన్నికల నియమావళిని పాటించి సజావుగా జరిగేటట్లు సహకరించాలని నామినేషన్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులను కోరారు. పోలింగ్ నాడు ఓటర్లకు మంచినీరు, నీడ తదితర సౌకర్యాలను కల్పించాలని ఆయన ఎంపిడిఒ,తహశీల్దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల అధికారి లక్ష్మీపతి, ఎండిఒ చిన్నారావు, తహశీల్దారు శైలజ, ఎసిపి అప్పలరాజు, సిఐ చంద్రమౌళి పాల్గొన్నారు.

సింహాచలంలో ముగిసిన దుర్గాదేవి మహోత్సవాలు



సింహాచలం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

సింహాచలంలోని శ్రీ గణేష్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో 14 రోజుల పాటు నిర్వహించిన దుర్గాదేవి మహోత్సవాలు శనివారం అత్యంత వైభవంగా ముగిశాయి. సంఘం అధ్యక్షుడు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు, ప్రత్యేక ఆహ్వానితుడు గంట్ల శ్రీనుబాబు ఆధ్వర్యంలో ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ జగన్మాత దుర్గాదేవికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ అలంకరణలతో కొలుస్తూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉత్సవాల్లో భాగంగా భక్తులకు భారీ ఎత్తున అన్నసమారాధన చేపట్టారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా శనివారం సాయంత్రం జగన్మాత నిమజ్జనోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల వేషధారణలు, భక్తుల కోలాహలం, జయజయధ్వానాల నడుమ అమ్మవారి ఊరేగింపు ఉత్సాహంగా సాగింది. అనంతరం సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లు పరిశీలన చేపట్టిన అధికారులు

పద్మనాభం,అక్టోబర్ 24, ప్రభాతవార్త



మండలం పరిషత్ కార్యాలయంలో మండల ఎన్నికల అధికారి బి లక్ష్మీపతి ఆధ్వర్యంలో శనివారం ఎంపీటీసీల అభ్యర్థుల సమక్షంలో అధికారులు ఇటీవల వేసిన నామినేషన్ల ప్రక్రియ పరిశీలన చేపట్టారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పదిహేను ప్రాదేశిక నియోజకవర్గాలకు గాను వేసిన సుమారు వంద నామినేషన్లును ఉదయం ఎనిమిది గంటల నుండి అధికారులు పరిశీలించారు. అయితే బాందేవుపురం ఎంపీటీసీ స్థానానికి సంబందించి కుల ధృవీకరణ పత్రం లేకపోవడంతో తొలగించినట్లు అధికారులు చెప్పారు. మిగిలిన 99 నామినేషన్లు సజావుగా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండిఒ చిన్నారావు, తహశీల్దారు శైలజ, మాజీ జెడ్పీటీసీ దామోదరరావు, మాజీ ఎంపీపీ కె రాంబాబు, మండల టీడీపీ అధ్యక్షుడు రమణ, రామరాజు, కాళ్ల సత్యన్నారాయణ, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డిపల్లి జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా పి.అప్పలరాజు నామినేషన్



పద్మనాభం,అక్టోబర్24,ప్రభాతవార్త

మండలంలో మేజర్ పంచాయతీ ఎంపీటీసీ అభ్యర్థిగా ఇదే గ్రామానికి చెందిన పుప్పాల అప్పలరాజు శుక్రవారం సాయంత్రం భీమిలి నియోజకవర్గ జనసేన ఇనచార్జి పి సందీప్ ఆదేశాల మేరకు నామినేషన పత్రాలను ఎన్నికల అధికారి బి లక్ష్మీపతికి అందజేసారు. అయితే తనను ఎంపీటీసీ అభ్యర్థిగా ఆదరిస్తే ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. గ్రామంలో ఉన్న డ్రెయినేజీ వ్యవస్థను అభివృద్ధి చేసి ప్రజల చిరకాల వాంఛ తీరుస్తారని అన్నారు.

అగ్రిగోల్డ్ బాండ్ల సేకరణ

విశాఖ క్రైమ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

ఏపీ సీఐడీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు అగ్రిగోల్డ్ బాధితుల నుంచి బాండ్ల సేకరణ కార్యక్రమం చేపట్టారు. పోలీస్ కమిషనర్ శంఖబత్రబాగ్చి ఆధ్వర్యంలో ప్రస్తుతం మహారాణిపేట పరిధిలోని బాధితుల నుంచి బాండ్లు చేపట్టారు. మిగిలిన ప్రాంతాలకు సంబంధించి అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహించే షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. ఇందులో భాగంగా అక్టోబర్ 26, 27 తేదీల్లో అల్లిపురం, చెంగల్రావు పేట, రామజోగి పేట, దండుబజార్ ప్రాంతాల బాధితులకు అవకాశం కల్పించారు. అలాగే అక్టోబర్ 28 నుంచి 31 వరకు పూర్ణా మార్కెట్ ఏరియా,ప్రకాశరావు పేట, శాలిపేట, కృష్ణా నగర్,ఎల్లమ్మ తోట ప్రాంతాల బాధితుల నుంచి బాండ్లు సేకరిస్తారు.బాధితులు సూర్యాబాగ్‌లోని ఏఆర్ గ్రౌండ్స్ పక్కన ఉన్న పోలీస్ కళ్యాణ మండపం వద్దకు హాజరుకావాలని కోరారు.పరిశీలన నిమిత్తం ఒరిజినల్ బాండ్లతో పాటు సంతకం చేసిన కలర్ జిరాక్స్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను సమర్పించాలన్నారు. నిర్దేశిత తేదీల్లో రాలేని బాధితుల కోసం అవసరాన్ని బట్టి మరో తేదీని కేటాయిస్తామని, జిల్లాలోని మిగిలిన మండలాల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని సీపీ స్పష్టం చేశారు.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పనితీరుపై అవగాహన

పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

విశాఖ క్రైమ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త

పోలీస్ కమేమరేషన్ డే సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిచయం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర, విధుల గురించి వివరించారు. విధి నిర్వహణలో పోలీసులు ఉపయోగించే తుపాకులు, రివాల్వర్లు, పిస్టళ్లు తదితర ఆయుధాలను చూపించి, వాటి వినియోగం, ప్రాముఖ్యతతో పాటు పాటించాల్సిన భద్రతా నియమాలను తెలియజేశారు. పోలీస్ వాహనాలు, కమ్యూనికేషన్ పరికరాలు, ఇతర విధి నిర్వహణ సామగ్రి పనితీరును కూడా వివరించారు. మహిళలు, బాలికల భద్రత, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం ఎలా పొందాలనే విషయాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ చట్టాలను గౌరవించాలని, బాధ్యతగల పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసుల విధులు, బాధ్యతలు, ప్రజల భద్రత కోసం చేపట్టే చర్యలపై ప్రత్యక్ష అవగాహన లభించింది.



పోలీసు ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన

విశాఖ క్రైమ్, అక్టోబర్ 24 ప్రభాతవార్త



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం ఓపెన్ హౌస్ ఆయుధాల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. నగర సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్లతో పాటు ఏఆర్ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరు, విధుల్లో వినియోగించే ఆయుధాలు,ఆధునిక పరికరాల గురించి అధికారులు వివరించారు. డాగ్ స్క్వాడ్,బాంబు డిటెక్షన్ స్క్వాడ్, కమ్యూనికేషన్ విభాగం, ఫింగర్‌ప్రింట్స్, క్లూస్ టీమ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేసి ఆయా విభాగాల పనితీరుపై అవగాహన కల్పించారు. అల్లర్ల సమయంలో గుంపులను ఎలా అదుపు చేస్తారు, చెదరగొట్టేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే అంశాలను విద్యార్థులకు తెలియజేసారు. వజ్ర వాహనం ద్వారా బాష్పవాయువును ప్రయోగించే విధానాన్ని ప్రత్యక్షంగా ప్రదర్శించారు. పోలీసుల ఆయుధాలు, సాంకేతిక పరిజ్ఞానం, విధుల గురించి తెలుసుకున్న విద్యార్థులు ఆసక్తి కనబరిచారు. ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన పోలీసు కమిషనర్‌కు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

లోక్ అదాలత్‌ల నిర్వహణకు సన్నాహాలు ముమ్మరం

నవంబర్ 21న చెక్‌బౌన్స్ కేసులపై ప్రత్యేక లోక్ అదాలత్.. డిసెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

-కక్షిదారులు రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్

విశాఖ లీగల్, అక్టోబర్ 24, ప్రభాతవార్త



పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించి, కక్షిదారులకు సులభతరమైన న్యాయాన్ని అందించడమే లక్ష్యంగా విశాఖపట్నంలో రాబోయే ప్రత్యేక లోక్ అదాలత్, జాతీయ లోక్ అదాలత్ నిర్వహణకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ అధ్యక్షతన న్యాయాధికారులతో సమన్వయ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో లోక్ అదాలత్‌ల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, కేసుల గుర్తింపు, అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. 2026 నవంబర్ 21న చెక్‌బౌన్స్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనుండగా, డిసెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.జాతీయ లోక్ అదాలత్‌లో రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసులు, సివిల్ వివాదాలు, బ్యాంకు రికవరీ కేసులు, మోటారు వాహన ప్రమాద పరిహార కేసులు, కుటుంబ వివాదాలు తదితర కేసులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

రాజీతో సత్వర న్యాయం

కోర్టుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న చెక్‌బౌన్స్ కేసులతో పాటు రాజీకి అర్హమైన సివిల్, క్రిమినల్ కేసులను లోక్ అదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ కక్షిదారులకు సూచించారు. న్యాయవాదులు, కక్షిదారులు, సంబంధిత అధికారులు సమన్వయంతో వ్యవహరించి, పరస్పర అంగీకారంతో వీలైనన్ని ఎక్కువ కేసులను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.లోక్ అదాలత్‌ల ద్వారా వివాదాలను పరిష్కరించుకోవడం వల్ల సమయం, ఖర్చు ఆదా కావడమే కాకుండా, ఉభయ పక్షాలకు సత్వర న్యాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరస్పర అవగాహనతో వివాదాలకు ముగింపు పలకడం ద్వారా ఇరు పక్షాల మధ్య సత్సంబంధాలు కొనసాగేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఆర్. సన్యాసి నాయుడు, జిల్లాలోని న్యాయాధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమాన్ని విస్మరించవద్దు

విదసం కార్యదర్శి డాక్టర్ బూసి వెల్లడి

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



ఎస్సీ ఎస్టీల సంక్షేమ పథకాలు పునర్దురించని పార్టీలు మాట తప్పాయని ఆరోపించారు. స్థానికల్లో ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని విదసం కార్యదర్శి డాక్టర్ బూసి పిలుపునిచ్చారు. శనివారం విశాఖ అంబేద్కర్ భవన్‌లో జరిగిన పత్రికా సమావేశంలో వెంకటరావు మాట్లాడుతూ ఎన్నికల హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. దళితులకు వైసీపీ చేసిన అన్యాయం ప్రజలు మరవలేదన్నారు. దళిత వాడల అభివృద్ధికి ఎన్ని నిధులు వెచ్చించారో వివరణ ఇవ్వాలన్నారు. సిద్ధంతిక పరంగా అంబేద్కర్ అంబేద్కర్ భావజాల ఎజెండాతోను బీఎస్పీ నీలి పార్టీలు, ఇండియా బ్లాక్ పార్టీల అభ్యర్థులను గెలిపించాలని కోరారు.స్థానిక సంస్థలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జాజి ఓంకార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సోదదాసి సుధాకర్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాల నాయకులు యెడ్ల గోపి గోపి, బొమ్మాళి సుందరరావు, వి రాజు, గోపి, గోడి వెంకటేశ్వరరావు, చెక్క రాంబాబు, గుడివాడ ప్రసాద్, మర మహేష్, గుడివాడ భాస్కర, గురుదేవి పావడ సన్యాసిరావు పాల్గొన్నారు.

నాకు బి ఫోరం విషయంలో అన్యాయం జరిగింది

కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ దండి ప్రియాంక

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



నాకు బి ఫోరం విషయంలో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధికారికంగా దండి ప్రియాంకను ప్రకటించి, నామినేషన్ పత్రాలు దగ్గర ఉండి రిటర్నింగ్ అందజేయాలని ప్రకటించిన తనకు అన్యాయం జరిగిందని ఆమె వాపోయారు. శనివారం ఉదయం దాబాగార్డెన్‌లో విజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో అభ్యర్థికి బి ఫార్మ్ అందజేశారన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు అందజేసిన బి ఫారంని రద్దు చేసి పార్టీ అధికారికంగా ప్రకటించిన ప్రియాంక దండి అభ్యర్థిత్వాన్ని గుర్తించాలని లేఖలో కోరారన్నారు. ఆ లేఖను నిర్ణీత గడువులోగా రిటర్నింగ్ అధికారిక అందజేసినా నియమిత మరో బి ఫార్మ్ లేనందున నా నామినేషన్ను అధికారిక అభ్యర్థిగా గుర్తించాలేదు అని వాపోయారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులు సుమారు. 65మంది పోటీలో ఉన్నారన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన యువ నాయకురాలిని, కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉండి ఉంటే బలమైన పోటీ ఇచ్చేదానిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మేయర్ గా ఉన్నపుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. జిల్లా చాలా అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనను నెమరు వేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ పీసీసీ అధికార ప్రతినిధి జర్రిపోతుల ముత్యాలు సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, అచ్యుతరావు పొట్నూరు నాగేంద్ర, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ స్వాములకు అల్పాహారం

విశాఖపట్నం, అక్టోబర్ 24 ప్రభాతవార్త



శ్రీ సాయి ధ్యాన మందిర్ ఈస్ట్ షిరిడిలో దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం నుండి డిసెంబర్ 15 వరకు బోత్రా షిప్పింగ్ కంపెనీ ఆధ్వర్యంలో అల్పాహారం అందిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. దీక్ష వహించిన అయ్యప్ప, భవాని, మాల ధరించిన స్వాములకు ఉదయం 07:00 గంల నుండి 08:00 గంల వరకు ప్రతి రోజు అల్పాహార వితరణ చేయబడును ఈ అవకాశం స్వాములు అందరూ పాల్గొవాలని కోరారు.

నక్కపల్లిలో స్థానిక ఎన్నికల కౌంటింగ్, సామాగ్రి పంపిణీ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



నక్కపల్లి, అక్టోబర్ 24, ప్రభాతవార్త

జిల్లాలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరగనున్నందున జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శని వారం నక్కపల్లిలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రం, ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన వసతులు, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో అడ్డరోడ్డు ఆర్డీవో రామలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు, తాసిల్దార్ చిన్ని కృష్ణ, ఎంపీడీవో కే. చలపతిరావు, ఎంఈఓలు నరేష్, దొర, సర్వేర్లు రమేష్, సత్తిబాబు, ఈవో పీవీపీ రాజశేఖర్, చిన్నం నాయుడు, స్థానిక అధికారులు ఉన్నారు.

విశాఖ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

కూటమికి అఖండ మెజారిటీ అందించాలి : ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్

విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త



జీవీఎంసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అఖండ మెజారిటీ అందించి, విశాఖపట్నం అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పిలుపు నిచ్చారు. దక్షిణ నియోజకవర్గంలోని 45వ వార్డు టీడీపీ అభ్యర్థి అక్కిరెడ్డి జగదీష్‌కు మద్దతుగా స్థానిక ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్‌తో కలిసి ఎంపీ శ్రీభరత్ ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. రైల్వే న్యూ కాలనీలోని శ్రీలక్ష్మీ గణ పతి ఆలయం, శ్రీకన్యా థియేటర్ పరిసర ప్రాంతాలు, సుబ్బలక్ష్మీ నగర్‌లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిసి కూటమి అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. నగర అభివృద్ధి, మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రజలకు పారదర్శకమైన పాలన అందించేందుకు కూటమి కట్టుబడి ఉందని పేర్కొంటూ, విశాఖపట్నాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఎంపీ శ్రీభరత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మహావిశాఖ నగర అభివృద్ధి కూటమి కార్పొరేటర్లతోనే సాధ్యం : ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్

62, 63 వార్డుల్లో టిడిపి, జనసేన ఉమ్మడి ఎన్నికల ప్రచారానికి ఎం.పి.శ్రీభరత్ నేతృత్వం



విశాఖపట్నం, అక్టోబర్ 24, ప్రభాతవార్త

జీవీఎంసీ ఎన్నికల నేపథ్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గంలో కూటమి అభ్యర్థులకు మద్దతుగా విశాఖపట్నం ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్ శుక్రవారం భారీ రోడ్‌షో, ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. 62వ వార్డు జనసేన అభ్యర్థి నీరుకొండ దినకర్‌కు మద్దతుగా పంజాబ్ హోటల్ జంక్షన్ సమీపంలోని శ్రీ శివాలయం వద్ద ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం 63వ వార్డు టీడీపీ అభ్యర్థి పెంటకోట గీతా నాగ స్రవంతితో కలిసి మర్రిపాలెం రైల్వే స్టేషన్ బీఆర్‌టీఎస్ సర్వీస్ రోడ్డులో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొని ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి స్థానిక సమస్యల పరిష్కారానికి కార్పొరేటర్లు కీలకమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నగరంలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 24 వేల మందికి కన్వేయన్స్ డీడ్లు, మరో 4 వేల మందికి కొత్త పట్టాలు అందించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్య మిస్తూ పారదర్శక పాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. విశాఖ మేయర్ అభ్యర్థి డాక్టర్ ముక్కా శ్రావణితో పాటు ఉత్తర నియోజక వర్గంలోని కూటమి అభ్యర్థులకు ప్రజలు మద్దతు అందించాలని ఎంపీ శ్రీభరత్ కోరారు. 62వ వార్డులో గ్లాస్, సైకిల్ గుర్తులకు, 63వ వార్డులో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. బిజేపి ఉత్తరనియోజక వర్గ ఆఫీస్ ఇన్చార్జ్ దీపిక, జనసేన ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జ్ పి.ఉషాకిరణ్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

I, KOPPADI LAXMIKUMARI W/O KOPPADI NAGARAJU previously called BOMMIDI LAXMIKUMARI R/O 5-80/4, KESAVADASU PALEM, AGASTEEN COLONY, SAKHINETIPALLI, DR. BR AMBEDKAR KONASEEMA now changed my name from BOMMIDI LAXMIKUMARI to KOPPADI LAXMIKUMARI. Henceforth I will be called as KOPPADI LAXMIKUMARI for all purposes. (Ro.No.30536)

I, MOHAMMED AZHARUDHEEN S/O SYED ABDUL KADER, previously called SYED ABDUL KADAR MOHAMMED AZHARUDHEEN R/O FNO 403, 7-17-16/1, RAMS ENCLAVE, KIRLAMPUDI LAYOUT, CHINNA WALTAIR, VISAKHAPATNAM, now changed my name from SYED ABDUL KADAR MOHAMMED AZHARUDHEEN to MOHAMMED AZHARUDHEEN Henceforth I will be called as MOHAMMED AZHARUDHEEN for all purposes. (Ro.No.30547)

I, BHOGIPATI RAMANJANEYA KUMAR S/O BHOGIPATI ADIMURTY, previously called BOGIPATI RAMNJANEYA KUMAR R/O 27-272/2, APPANNAPALEM, VEPAGUNTA, PENDURTHI, VISAKHAPATNAM, now changed my name from BOGIPATI RAMNJANEYA KUMAR to BHOGIPATI RAMANJANEYA KUMAR Henceforth I will be called as BHOGIPATI RAMANJANEYA KUMAR for all purposes. (Ro.No.30560)

I, SHAIK ANSAR VALLI S/O SHAIK KADHAR BASHA previously called MAHAMMAD ANSARVALLY R/O 38-32-38 DR ZAKAAR HUSSAIN NAGAR, MARRIPALEM VISAKHAPATNAM, now changed my name from MAHAMMAD ANSARVALLY to SHAIK ANSAR VALLI Henceforth I will be called as SHAIK ANSAR VALLI for all purposes. (Ro.No.30546)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్‌లోన్ సెంటర్ (64468), డి.నెం.13-75/1, ఎన్.హెచ్.16 సర్వీస్ రోడ్డు, బాటా షోరూమ్ పైన, శ్రీనివాస నగర్, మధురవాడ, విశాఖపట్నం - 530048. Email : sbi.64468@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఏడిద సీతారామయ్య (అధీకృత అధికారి), మొబైల్ నెం.98664 87252, ఆస్తి తనిఖీ కొరకు : 8019416342 & 8500373077

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: శ్రీ కోయిలాడ సురేష్, తండ్రి : సాంబమూర్తి, డి.నెం.6-91/16, పోర్టు కాలనీ, వెంకటేశ్వర గుడి దగ్గర, లక్ష్మీపురం, విశాఖపట్నం జిల్లా - 530047. డిమాండ్ నోటీసు తేది: 19-12-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.19-12-2025 నాటికి రూ.28,00,508/- + తేది.20.12.2025 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.16-10-2026 నాటికి రూ.30,06,519/- + తేది.17.10.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

షెడ్యూల్ ఆస్తి వివరములు: ఆస్తి ఐడి : SBIN000KR: విశాఖపట్నం జిల్లా, పెందుర్తి ఎస్ఆర్‌బి పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, లక్ష్మీపురం గ్రామ సర్వే నెం.75/1 పార్ట్ లోని 103.33 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 34.44 చ॥గ॥లు లేదా 28.796 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో, మొత్తం మొదటి అంతస్తు నందు 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో గల ఆర్‌సిసి స్లాబ్ ఇంటి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.185/2019, తేది.18.01.2019 ప్రకారం శ్రీ కోయిలాడ సురేష్ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ఇతరులకు చెందిన స్థలం, దక్షిణం : పులమరశెట్టి చిన అప్పారావు గారి స్థలం, పడమర : రోడ్డు, ఉత్తరం : 30' అ॥ల రోడ్డు. కొలతలు: తూర్పు : 31'.0" అ॥లు లేదా 9.44 మీ॥లు, దక్షిణం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు, పడమర : 31'.0" అ॥లు లేదా 9.44 మీ॥లు, ఉత్తరం : 30'.0" అ॥లు లేదా 9.14 మీ॥లు. 850 చ॥అ॥లు (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణంతో గల పూర్తి మొదటి అంతస్తునకు హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఉమ్మడి మెట్లు & వరండా.

రిజర్వు ధర : రూ.21,33,900/- ధరావత్తు : రూ.2,13,390/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 11-11-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: తేది: 26-10-2026 నుండి 10-11-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్‌లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కామందా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 16-10-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా